# ప్రజ్ఞాదీపిక

ఆర్య మైత్రేయ



అనుసృజన

తియ్యగూర సీతారామి రెడ్డి

నందం శ్రీనివాసరావు

# ప్రజ్ఞాదీపిక

ఆర్య మైత్రేయ

*అనుసృజన*

**తియ్యగూర సీతారామి రెడ్డి**

**నందం శ్రీనివాసరావు**

*ప్రచురణ*

**ధర్మదీపం ఫౌండేషన్**

C/o. హైదరాబాద్ స్టడీ సర్కిల్

1-2-365/25/సి, ఇందిరాపార్క్ క్రాస్‌రోడ్స్,

దోమల్‌గూడ, హైదరాబాద్-500 029.

ఫోన్ : 040-27635654

# Prajna Deepika

Original : Arya Maitreya

*Translated by :*
Tiyyagura Sitarami Reddy
Nandam Srinivasa Rao

© Dharmadeepam Foundation

Publication No : 15

First Edition : March, 2012

Copies : 1000

Price : ₹ 60/-

*Copies available at :*
**Arts & Letters**
Ph: 040-27635654

*Printed at :*
**Kala Jyothi Process Pvt. Ltd.,**
1-1-60/5, R.T.C. Cross Roads,
Musheerabad, Hyderabad-500 020.
Ph : 040-27645536.

# అనుక్రమం


ముందుమాట v

జయమంగళం vii

అనుసృజకుల పలుకులు viii

తథాగతుని తొలి గాథలు ix

బుద్ధవందనం x

**ప్రజ్ఞాక్షేత్రం 3 - 25**

పంచస్కంధాల మార్గం 3

స్కంధాలను గురించిన సంభాషణలు 13

అనాత్మ యొక్క ధర్మాలు 19

అనిత్యం, దుఃఖం, అనాత్మ 22

బుడగల సమూహం 23

**ఆరు ఇంద్రియాల ద్వారా ప్రజ్ఞ 26 - 33**

సంపూర్ణంగా అర్థం చేసుకొనుట 26

ప్రజ్వలనం 28

నిర్వాణ మార్గం 30

లోకమంతా శూన్యమే! 31

విజ్ఞానం కూడా అనాత్మయే! 32

**ధాతు మార్గం 34 - 39**

పదునెనిమిది ధాతువులు 34

నాలుగు మహాధాతువులు 35

ఆరు ధాతువులు 36

**జన్మ కారణం** **40 - 52**

దుఃఖానికి మూలకారణం 40

ధర్మ నిశ్చలత 42

నలభై నాలుగు రకాల జ్ఞానం 44

మధ్యమార్గం 47

విజ్ఞాన ప్రవాహం 49

సంసారాన్ని దాటడం 50

**చతురార్య సత్యాలు** **53 - 57**

సంబుద్ధులందరికీ ఇవి సత్యాలే 53

నాలుగు సత్యాల వాస్తవికత 54

గుప్పెడు ఆకులు 54

సత్యాన్ని అనుభూతి చెందకపోవడం 55

కొండ చరియ 55

మార్గంలో ప్రవేశించడం 56

ఆస్రవాల క్షయం 57

**అంతిమ గమ్యం** **58 - 65**

నిర్వాణమంటే ఏమిటి? 58

నిర్వాణానికి 33 పర్యాయ పదాలు 59

ఆధారం 60

అనుత్పన్నం 60

నిర్వాణానికి సంబంధించి రెండు విషయాలు 61

అగ్ని, సముద్రం 62

**అనాథపిండక సూత్రం** **66 - 68**

# ప్రజ్ఞాదీపిక

**వె**లుగటఁ, కనలేదట కన్ను, వెంట నీడ
లంట వట, కాలదట, శీతలం బదేమి
చిత్రమొ, తెలిసి వెన్నెల చలువ గాదు
తెలియక అనుభూతికి రాదు తరచి చూడ

**వె**లుపల జగతిన వెలుగు వెలుగు గాదు
లోపట బొమల మధ్య వెలుగది గాదు
బోధి వెలుగన్న పొంగి పొరలు ప్రజ్ఞ।
బోధి వెలుగన్న డెందము పొందు శాంతి ॥

# ప్రజ్ఞాక్షేత్రం

## పంచస్కంధాల మార్గం

**నా**మరూపాల (మనశ్శరీరాల) అనిత్య క్షేత్రం మొత్తం ఐదుస్కంధాలతో నిర్మింపబడివుంది. అవి **కాయానికి సంబంధించి:** (1) రూపస్కంధం; **చిత్తానికి సంబంధించి:** (2) వేదనాస్కంధం (3) సంజ్ఞాస్కంధం (4) సంస్కారస్కంధం (5) విజ్ఞానస్కంధం. ఈ ఐదుస్కంధాలు కూడా నాలుగు ధాతువులతో ఏర్పడివున్నాయి. అవి భూమి, నీరు, అగ్ని, వాయువు. ఈ అనిత్య క్షేత్రంలో ఇంతకు మించి ఇంకేమీలేవు.

ఉపాదానం (Clinging) అంటే పట్టుకొని వ్రేలాడే తత్వానికి దారితీసే స్కంధ విభాగం.

ఒకసారి శ్రావస్తిలో భగవానుడు ఈ విధంగా బోధించాడు– "భిక్షువులారా! ఉపాదానానికి దారితీసే ఐదుస్కంధాలను గూర్చి వివరంగా తెలుసుకోండి."

**రూపస్కంధం** (Form); **వేదనాస్కంధం** (Feelings); **సంజ్ఞాస్కంధం** (Perception); **సంస్కారస్కంధం** (Volitional formations); **విజ్ఞానస్కంధం** (Consciousness) అనే ఐదు ఉపాదానానికి దారితీస్తాయి.

**వివరణ:** సాధారణంగా ఈ ఐదు స్కంధ విభాగాలు ప్రజ్ఞకు మూలసాధనాలు. ఈ జ్ఞానం ఉపాదానానికి దారితీస్తే భవచక్రం. ఈ జ్ఞానం అనిత్య అనాత్మ ధర్మాలను తెలుసుకొంటూ విముక్తికి దారితీస్తే ధర్మచక్రం. విముక్తి మార్గం తెలియాలంటే ముందు బంధం ఎలా కలుగుతుందో తెలుసుకోవాలి. అప్పుడే బంధాన్ని ఛేదించగలుగుతాం. దాని కోసం ముందుగా ఈ ఐదుస్కంధాల ధర్మాలను తెలుసుకొందాం.

**1) రూపస్కంధం యొక్క ధర్మం:** పృథ్వీ, జలము, అగ్ని, వాయువు అనే నాలుగు ధాతువులతో ఈ శరీరం ఏర్పడుతుంది. ఇది ఎల్లప్పుడూ మార్పు చెందుతూవుంటుంది.

**2) వేదనాస్కంధం యొక్క ధర్మం:** సంజ్ఞ నిర్ణయానుసారం స్పందిస్తుంది. మంచిగా ఉందని, బాగుందని సంజ్ఞ కనుక నిర్ణయిస్తే సూక్ష్మసంవేదనలు కలుగుతాయి. చెడుగా ఉంది బాగోలేదు అని సంజ్ఞ నిర్ణయిస్తే స్థూల సంవేదనలు కలుగుతాయి. సూక్ష్మసంవేదనల వలన ఇంకా కావాలి కావాలి అనే రాగం పుడుతుంది. స్థూల సంవేదనల వలన ఇక వద్దు వద్దు అనే ద్వేషం పుడుతుంది. ఈ రాగ ద్వేషాల వలన తృష్ణ జనిస్తుంది.

ఈ తృష్ణ వలన ఉపాదానం అంటే, పట్టుకు వ్రేలాడే తత్వం, అంటుకుపోయే తత్వం ఏర్పడుతుంది. ఈ సంవేదన(వేదన)లే మనశ్శరీరాల మధ్య వారధి. మనసులో కలిగిన ఆలోచనలకు అనుగుణంగా సంవేదనలు కలుగుతూ ఉంటాయి. అలాగే శరీరానికి బాహ్యస్పర్శ జరిగినప్పుడు దానికి అనుగుణంగా చిత్తం స్పందిస్తూ ఉంటుంది. ఈ రెండింటికి అవినాభావ సంబంధం ఉంది. ధ్యాన సాధనలో మనశ్శరీరాలు రెండూ సంవేదనాశీలి అయితే క్షణక్షణం కలిగే సంవేదనలను సమతతో చూడటం వలన అవి సూక్ష్మమయినా, స్థూలమయినా కంపించడం జరుగదు. ఉపాదానం క్షయమవుతుంది. అంటే సంవేదనలపై సమతను సాధించడం ద్వారా సంజ్ఞ వెలకట్టడం మానుకొంటుంది. ఎప్పుడైతే సంజ్ఞ వెలకట్టదో రాగద్వేషాలు ఏర్పడవు. తృష్ణజనించదు. ఉపాదానం ఏర్పడదు.

**3) సంజ్ఞాస్కంధం యొక్క ధర్మం:** గ్రహించినదాన్ని పూర్వమున్న సంస్కార జ్ఞానంతో పోల్చుకొని, బాగున్నదనో బాగుగాలేదనో, మంచిదనో, చెడ్డదనో వెలకడుతుంది.

**4) సంస్కార స్కంధం యొక్క ధర్మం:** లోక స్పర్శను రాగంతో గ్రహించినా, ద్వేషంతో గ్రహించినా, మోహంతో గ్రహించినా సంస్కారం ఏర్పడుతుంది. ఇవి మూడు రకాలు. 1) నీటి మీద రాతల వంటి సంస్కారాలు. 2) ఇసుక మీద రాతల వంటి సంస్కారాలు. 3) శిలాశాసనాల వంటి సంస్కారాలు.

**5) విజ్ఞాన (చేతన) స్కంధం యొక్క ధర్మం:** మనశ్శరీరాలకు లోకంతో స్పర్శ జరిగినపుడు గ్రహించే పని చేస్తుంది. దీని యొక్క ధర్మం గ్రహించడం.

ఏర్పడిన సంస్కారానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు జరిగే స్పర్శలకు సంజ్ఞ వెలకడుతుంది. దానికి అనుగుణంగా సంవేదన మేల్కొంటుంది. దీనికి అనుగుణంగా మళ్ళీ సంస్కారం ఏర్పడుతుంది. ఇది ఒక సంక్లిష్టమైన సంయోగంతో కూడిన ఎడతెగని చక్రం. సాధారణ చిత్తం విడగొట్టి తెలుసుకోలేనిది. ఒక సముద్రంలో జలాన్ని ఇది గంగాజలం, ఇది యమునాజలం, ఇది గోదావరి జలం, ఇది కృష్ణాజలం అని వేరు చేయడం అసంభవం. అలాగే ఒక్క క్షణంలోనే ఎంతో వేగంగా ఈ నాలుగు విభాగాలు కలిసి తమ తమ ధర్మాలను నిర్వహించడం వలన ఈ సంక్లిష్టమైన సంయోగ ధర్మం తెలుసుకోలేని తనంతో అవిద్యలో పడిపోతాం. ఈ ధర్మాలను విడగొట్టి స్వానుభూతితో తెలుసుకోవడాన్నే ధర్మ విచయం అంటారు.

కనుక భగవానుడు పంచస్కంధాల జ్ఞానాన్ని బోధిస్తున్నాడు.

"ఓ భిక్షువులారా! ఈ ఐదుస్కంధాలను నాలుగు స్థితుల్లో స్వానుభూతితో ఎప్పటి దాకా తెలుసుకోలేకపోయానో అప్పటి దాకా నాకు సంపూర్ణ సంబోధి జ్ఞానం కలుగనేలేదు. ఎప్పుడైతే నేను స్వానుభూతితో ఈ ఐదు స్కంధాలను నాలుగు స్థితుల్లో ఉన్నవి ఉన్నట్లుగా తెలుసుకొన్నానో అప్పుడు ఏ లోకాలకు చెందిన దేవతలైనా పొందలేని, మారుడు నిరోధించలేని, చివరకు ఆ బ్రహ్మకు కూడా అందని సంబోధిని పొందాను. ఈ లోకంలోని బ్రాహ్మణులుగాని, శ్రమణులుగాని, ఏ మానవుడుగాని పొందని సమ్యక్ సంబోధిని పొందాను."

*ఈ గాథలో భగవానుడు ఉపాదానానికి కారణభూతమైన ఐదు స్కంధాలను నాలుగు స్థితుల్లో అనుభూతితో తెలుసుకోవాల్సిన ఆవశ్యకతను ఎంత నొక్కి చెప్పాడో గమనించండి!*

మరి భిక్షువులారా! ఈ ఐదుస్కంధాల యొక్క నాలుగు స్థితులు ఎలా ఉంటాయో తెలుసుకోండి.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Prajna+Deepika**

* * *